మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలి

కొత్తూరు, మే 7: బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను మోసం చేసి గద్దె నెక్కాయని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కనీసం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొస్గి శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు జె. శ్రీనివాసులు, భిక్షపతి, ఈశ్వర్‌గౌడ్, గోపాల్ గౌడ్, ఆంజేయులుగౌడ్, నర్సింహ, విష్ణుమూర్తి, దేవయ్యగౌడ్

మల్లాపూర్ తండాలో ..

కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తండాలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా లక్షణ్‌నాయక్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి, మల్లాపూర్ తండా అధ్యక్షుడు లభ్యనాయక్, మోహన్‌నాయక్, చెన్నారెడ్డి, మైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బీమ్లానాయక్, వెంకటేశ్‌నాయక్, శ్రీనూనాయక్ పాల్గొన్నారు.

ఇంటింటికీ తిరిగి.. ఓటు అభ్యర్థించి..

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం

చేవెళ్లరూరల్, మే 7 : చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం ముడిమ్యాల్, కుమ్మెర గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి గతంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాములు, మాజీ సర్పంచ్ భానుతేజ, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, కురుమ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ శివనీలచింటూ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, ఎంపీటీసీ సత్యనారాయణచారి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు మహేశ్, అబ్దుల్‌ఘనీ, నాయకులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ముడిమ్యాల్ గ్రామంలో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

షాద్‌నగర్‌రూరల్, మే 7: యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని పతంజలి యోగా సమితి షాద్‌నగర్ అధ్యక్షుడు పానుగంటి శశిధర్ అన్నారు. షాద్‌నగర్ పతంజలి యోగా సమితిలో శిక్షణ పొందిన సూరం రామయ్య, నరేందర్ భారత ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన యోగా పరీక్షలో ప్రతిభ కనబర్చి ఆయుష్ డిపార్టుమెంటులో శిక్షణ పొందేందుకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు వారికి ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. షాద్‌నగర్ పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యోగా గురువు శశిధర్ తెలిపారు.

ధ్రువీకరణపత్రాలను అందుకున్న షాద్‌నగర్ పతంజలి యోగా సమితి సభ్యులు

గడపగడపకూ బీఆర్ఎస్ ప్రచారం

క్యామ మల్లేశ్‌ను గెలిపించాలి
రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి
కొహెడలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న క్యామ ఆరోని
గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్న
పార్టీ నాయకులు, కార్యకర్తలు

యాచారం : చింతపట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న క్యామ మల్లేశ్ కుమార్తె ఆరోని, బీఆర్ఎస్ నాయకులు

తుర్కయాంజాల్ : తొర్రూర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రైతుబంధు సమితి రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి

తుర్కయాంజాల్, మే 7 : భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి కోరారు. మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్‌లో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన క్యామ మల్లేశ్‌ను గెలిపిస్తే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదయ్య, మాజీ వార్డు మెంబర్ బాలకృష్ణ, నాయకులు భాష, శ్రీశైలం, వెంకటేశ్, నాగరాజు పాల్గొన్నారు.

కొహెడలో ఇంటింటి ప్రచారం..

ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉండే క్యామ మల్లేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్ కూతురు క్యామ ఆరోని కొహెడలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో కొహెడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చింతపట్లలో..

యాచారం : మండలంలోని చింతపట్ల గ్రామంలో భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజారిటితో గెలిపించాలని కోరుతూ ఆయన కుమార్తె ఆరోని మంగళవారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామంలో ఉపాధి పనులు నిర్వహిస్తున్న కూలీలను కలిసి మాట్లాడారు. గడ్డమల్లాయగూడ గ్రామంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రచార కార్యదర్శిఅచ్చన దానయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నల్లవెల్లిలో బీఆర్ఎస్ నాయకుడు యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆరోని మాట్లాడుతూ... బడుగుబలహీన వర్గాల నాయకుడు క్యామ మల్లేశ్‌ను ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. అబద్దాల కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవొద్దన్నారు. కారు గుర్తుకు ఓటేసి క్యామ మల్లేశ్‌ను ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భాష, బీఆర్ఎస్ నాయకులు నర్సింహరెడ్డి, చంద్రయ్య, కాసాని రవిగౌడ్, రాములు, బీరప్ప, జంగయ్య, అంజయ్య, పర్వతాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్ గెలుపే లక్ష్యం

మంచాల : బడుగు, బలహీన వర్గాలన్నీ ఏకమై బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ఆ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు వనపర్తి బద్రినాథ్‌గుప్తా అన్నారు. మంగళవారం మంచాల మండలం బోడకొండ, ఎల్లమ్మతండా గ్రామాల్లో క్యామ మల్లేశ్ గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బద్రినాథ్ గుప్తా మాట్లాడుతూ.. క్యామ మల్లేశ్ గెలుపుకోసం ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేటలో..

పెద్దఅంబర్‌పేట : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు మద్దతుగా మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. పెద్దఅంబర్‌పేటలో పార్టీ నాయకుడు దండెం రాంరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దేశారం బాలకృష్ణగౌడ్, నగేశ్‌యాదవ్, నాయకులు రాములు, మహ్మద్ ఇర్ఫాన్, అచ్యుత్, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, సంజీవ, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కుంట్లూరులో బీఆర్ఎస్ నాయకులు ఈదమ్మల బలరాం, తట్టిఅన్నారంలో విజయ్‌భాస్కర్‌రెడ్డి, మర్రిపల్లిలో దామోదర్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

మంచాల మండలం బోడకొండలో ..

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

అబ్దుల్లాపూర్‌మెట్ : కాంగ్రెస్ మాయ మాటలకు ప్రజలు మరోసారి మోసపోవద్దని ఎంపీటీసీ సాయికుమార్‌గౌడ్ అన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామపంచాయతీ, సుర్మాయిగూడ గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సాయికుమార్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, ఉపాధ్యక్షుడు రవి, మాజీ వార్డు సభ్యులు అమీద్, శ్రీకాంత్, నాయకులు శేఖర్, శ్రీశైలం, లింగస్వామి, శ్రీకాంత్, భాస్కర్‌రెడ్డి, శ్రీను, జి.శంకర్, గిరీశ్, శేఖర్, బి.లింగం, జి.శ్రీకాంత్, స్వామి, నాగరాజు, సాయి, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో..

పెద్దఅంబర్‌పేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రాంరెడ్డి తదితరులు

బస్టాండే.. ఇల్లు

మండల పరిధిలోని దండుమైలారం గ్రామంలో బస్టాండును ఇల్లుగా మార్చిన దృశ్యం
- ఇబ్రహీంపట్నంరూరల్, మే 7 :

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విజయం తథ్యం

ఆమనగల్లు, మే 7: నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని 13 గ్రామపంచాయతీలతో పాటు ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ స్థానికుడు, ఉన్నత విద్యావంతుడైన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎంపీటీసీ కుమార్, కౌన్సిలర్లు రాధమ్మ, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, శ్రీనివాస్, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, చంద్రునాయక్, యాదగిరి, నాయకులు యాదయ్య, గోపి, కుమార్, నరేందర్, గణేశ్, సురేశ్, అశోక్, బాలరాజు, మహేశ్, ప్రశాంత్ ఉన్నారు.

సజావుగా ప్రవేశ పరీక్ష

పరీక్షా కేంద్రం వద్ద తనిఖీ చేస్తున్న సిబ్బంది

పెద్దఅంబర్‌పేట, మే 7: అగ్రికల్చర్ ప్రవేశ పరీక్ష సజావుగా ముగిసింది. మున్సిపాలిటీలోని శ్రేయాస్ ఇంజినీరింగ్ కాలేజీతోపాటు పల్లవి ఇంజినీరింగ్ కాలేజీ తదితర చోట్ల పరీక్షా కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఉదయం 9 గంటలకు పరీక్ష ఉండగా, విద్యార్థులు 7 గంటల నుంచే కేంద్రాలకు చేరుకున్నారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఇబ్రహీంపట్నంరూరల్, మే 7 : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివేందుకు 2024-25విద్యా సంవత్సరానికి గానూ బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 6 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రభు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, తత్సమాన అర్హత కలిగిన విద్యార్థులు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ దోస్త్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఇతర సమాచారం కోసం 9440571781 , 9052867711లో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు ఘన సన్మానం

విద్యార్థులను సన్మానిస్తున్న ఎంపీపీ నర్మద, బీఆర్ఎస్ నాయకుడు బద్రీనాథ్‌గుప్తా

మంచాల, మే 7: మంచాల మండలం బోడకొండ జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మంగళవారం మంచాల ఎంపీపీ నర్మద ఘనంగా సన్మానించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బద్రినాథ్‌గుప్తా ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీను, రవీందర్, దశరథ, వెంకటేశ్‌గౌడ్, ప్రభాకర్, జీవన్, సాయితేజ్, రమేశ్, ఆకాశ్, చిన్నా పాల్గొన్నారు.

యాచారంలో భారీ వర్షం

యాచారం, మే 7 : మండలంలో మంగళవారం సాయంత్రం ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుడంతో ఎండ వేడిమితో కూడిన వడగాలలు, ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఉక్కపోతతో అతలాకుతలం అవుతున్న ప్రజలకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగింది. గాలివానకు అక్కడక్కడ వరిపంట స్వల్పంగా నష్టం వాటిల్లగా, మామిడి కాయలు నేలరాలి తోటలు దెబ్బతిన్నాయి. వాహనదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామాల్లో విద్యుత్ నిలిచిపోయి అంధకారమైంది.

మంచాలలో ఈదురు గాలులు..

మంచాల : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఆరుట్ల నుంచి బండలేమూరు వెళ్లే ప్రధాన రహదారిపై విద్యుత్ స్తంభంతో పాటు తాటిచెట్టు పడడంతో రాత్రి సమయంలో బండలేమూరు, చెన్నారెడ్డి గూడ గ్రామాల వారికి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈవిషయాన్ని స్థానికులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ స్తంభంతో పాటు తాటిచెట్లను తొలగించారు.

యాచారం మండలం మేడిపల్లిలో కురుస్తున్న వర్షం

షార్ట్ సర్క్యూట్‌తో పశుగ్రాసం దగ్ధం

యాచారం, మే7 : షార్ట్‌సర్క్యూట్‌తో పశుగ్రాసం దగ్ధమైన ఘటన మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో మంగళవారం స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన మేకల రాములు కుమారుడు అదే గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద పశుగ్రాసాన్ని కొనుగోలు చేసి ట్రాక్టర్‌లో నింపుకొని తన పొలం వద్దకు తరలిస్తుండగా, దాద్‌పల్లి రోడ్డులో ఒక్కసారిగా ఈదురుగాలు రావడంతో ట్రాక్టర్ పైన ఉన్న విద్యుత్ తీగల నుంచి మంటలు చెలరేగి పశుగ్రాసానికి అంటుకొని పశుగ్రాసం పూర్తిగా కాలి బూడిదయింది. దీంతో ఆర్థికంగా నష్టపోయినట్లు వాపోయాడు.

కాలిపోతున్న పశుగ్రాసం

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ట్రాన్స్‌జెండర్ ఓటరు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి పద్మజా రమణ

వనస్థలిపురం, మే 7: ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని హరిహరపురం కాలనీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సభ్యులు కోరారు. మంగళవారం ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. చిన్న చిన్న కారణాలతో ఓటు వేయకుండా ఉండిపోవద్దన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కును తేలికగా తీసుకోవద్దని, ఓటు ఎంతో శక్తివంతమైనదన్నారు. మే 13న ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు స్వతంత్ర్యరెడ్డి, రాయుడు ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు ఓటరు అవగాహన సదస్సు

ఆర్కేపురం, మే 7 : రంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి పద్మజా రమణ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ మహిళా సాధికారిక కేంద్రంలో మంగళవారం ట్రాన్స్‌జెండర్లకు ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఓటరు అవగాహన సదస్సులో ట్రాన్స్‌జెండర్లకు ఉచిత ట్రాన్స్‌జెండర్ సర్టిఫికెట్, ఐడీకార్డ్స్, రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ కోసం కావాల్సిన అఫిడవిట్స్ నోటరీ పత్రాలను ముకుందామాల, క్వీర్ బందు పేరెంట్స్ అసోసియేషన్ సంస్థ వ్యవస్థాపకులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పద్మజా రమణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటర్ లిస్ట్‌లో తమను నమోదు చేసుకోవాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లు ఎక్కడైనా వివక్షతకు గురైతే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో శ్రీదేవి, వినితా దేవి, రచన, ఆర్తి, విజయభాస్కర్, మంజుల, శ్రీకాంత్, కవిత, ప్రవంతి తదితరులు ఉన్నారు.

అత్తాపూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..

ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు

అత్తాపూర్, మే 7: చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా మూడవసారి రెపరెపలాడడం ఖాయమని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం శ్రీరామ్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకుని బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో చేవెళ్ల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ లభించిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, వారి సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్‌కే ఉందన్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో శివకుమార్, సంతోశ్, నాగేశ్, గురుముఖ సింగ్, జైహింద్‌రెడ్డి, నర్సింహా, మహేశ్‌ముదిరాజ్, సీనియర్ నాయకులు బంగా శ్రీనివాస్, యాదయ్య, భరత్‌సారంగి, రవిగౌడ్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.